మరి. ఆమె వంక కోపంగా చూశాడు.

అతని మనస్త్వం గురించి వివరించాలంటే ఇలా చాలా చాలా చెప్పవచ్చు. ప్రస్తుతానికి ఈ పరిచయం చాలనుకుంటాను.

తర్వాతి కథలోకి దూసుకు పోదాం...

ఒక రోజు అర్జంటుగా పిల్ల చూపుల కోసం రమ్మంటూ తండ్రి ఉత్తరం రాస్తే ట్రెయిన్‌లో బయలు దేరాడు.

కిటికీ పక్క సీట్లో కూర్చున్నాడు. సామాను సర్దుకుని ఎదురుగా [redacted] పులకించి పోయాడు.

అందుకు కారణం ఆ ఎదుయిగా ఒక అందాల బొమ్మ.

ఆమెను పరీక్షగా చూశాడు: నిస్సందేహంగా మంచి అందమైన అమ్మాయని నిర్ణయానికి వచ్చాడు.

మేలిమి బంగారు రంగు ఛాయ.... గుండ్రని ముఖం... లేత పెదవులు... విశాలమైన కళ్ళు... చక్కని మెడ... ఆ మెడలో బంగారు గొలుసు... ఆ గొలుసు తాలూకు లాకెట్ విశ్రాంతి తీసుకుంటున్న ఆ ప్రదేశం ఎత్తుకొండల్ని గుర్తు చేస్తూ... సన్నని నడుం... అందమైన పాదాలు...

ఓకే...ఏం అదృష్టం... ఆమెతో మాట్లాడి ఈ ప్రయాణాన్ని ఒక మధురమైన అనుభూతిగా [redacted]వాలి.

టపాకాయ తుస్సుమంది

అప్పుడే అతనిలో ఒక ఆలోచన... ఆమెతో డైరెక్టుగా మాట్లాడితే తన గొప్పతనం ఆమెకు స్వయంగా చెప్పుకోవాలి.

అలాకాక తన పక్కనే కూర్చున్న పెద్ద మనిషితో మాటలు కలిపి తన గురించి చెప్పుకుంటూ మధ్య మధ్యలో ఆమె ముఖంలోని ఫీలింగ్సు చూడాలి... ఆమె స్వయంగా తనతో మాట్లాడేలా చెయ్యాలి... అప్పుడే గొప్ప మజా...

ఇక ఆలస్యం ఎందుకు!. పక్క పెద్ద మనిషిని పలకరించి కబుర్లాడసాగేడు.

"నా రచనల ద్వారా ఆంధ్ర ప్రజలు నన్ను బాగా ఎరుగుదురు. కానీ నేను ఎదురైతే స్వయంగా చెప్తే తప్ప గుర్తుపట్టలేరు నన్ను..." అన్నాడు.

ఆ పెద్దమనిషి ఆశ్చర్యంగా చూశాడు ఆనందరావు వంక.

"మీరు రచయితా?" అని ప్రశ్నించాడు.

కాలరు సవరించుకుని ఓరకంట ఆ సుందరాంగి వైపు చూసి చిన్నగా దగ్గాడు. కానీ అతని దురదృష్టం... ఆమె ఇటు చూడలేదు. ఆమె చూపులు చేతిలో వున్న ఇంగ్లీషు నవలపైన వున్నాయి.

"అవునండీ... నా పేరు..." అంటూ ఒక ప్రముఖ రచయిత పేరు చెప్పాడు.

"అలాగా... చాలా సంతోష మిమ్మల్నిలా కల్సుకోవడం అదృష్టం..." అన్నాడు పె. మ. (పెద్ద మనిషి)

చిన్నగా నవ్వాడు ఆనందరావు.

"గతవారం ఆంధ్ర తేజ వారపత్రికలో మీ కథ 'అబద్ధాల కోరు...' చాలా బాగుంది. అన్నాడు మళ్ళీ పె.మ.

"అవును... ఆ కథ గురించి చాలా మంది ప్రశంసించారు..." అన్నాడు.

ఆ తర్వాత కథలు రాయడం గురించి తనకు తెలిసినదీ, తెలియనిదీ అంతా కలిపి వాగసాగేడు.

ఆ సుందరాంగి ఒకసారి ఇటు చూసింది. దాంతో పులకించి పోయాడు.

"అంతేకాదు... నేను నాటకాలు కూడా రాస్తాను.... డైరెక్టు చేస్తాను. ముఖ్య పాత్ర ధరిస్తాను. నా డ్రామాలు కూడా చాలా హిట్టయ్యాయి.... ఈ మధ్య జాతీయ సమైక్యత గురించి ఒక పుస్తకం రాశాను.... మళ్ళీ నెల దాన్ని మన భారత రాష్ట్రపతి ఆవిష్కరిస్తారు..." అన్నాడు.

"అబ్బో... చాలా గొప్ప విషయం..." అన్నాడు పె.మ.

తను చేస్తున్న ఉద్యోగం గురించి అబద్ధాలు చెప్పాడు. తను చాలా బిజీగా వుంటానని అన్నాడు. అయినా కూడా సమయం చిక్కేలా చేసుకుని ఈ కథలూ గట్రా రాస్తూంటాననీ సాహితీమాతకు యథాశక్తి సేవ చెయ్యడంలో తన జీవితం అంకితం చేస్తాననీ పెద్ద పెద్ద మాటలు మాట్లాడేడు.

ఆ పెద్ద మనిషికి తోడు మరో నలుగురు అతని మాటలు విని అతనితో ముచ్చటించసాగేరు. ఆ అందర్నీ ఆకట్టుకుంటూ రకరకాలుగా నోటికి వచ్చిన కూతలు కూస్తూ మధ్య మధ్య ఆ సుందరాంగి వైపు చూస్తూ గొప్పగా ఆనందించసాగేడు.

ఆ సుందరాంగి అతనివైపు ఒకసారి కన్ను ఆర్పకుండా చూసింది. దాంతో అతని మనసు పులకించి పోయింది. తన లక్ష్యం నెరవేరిందని తనలో తాను ఆనంద పడిపోయాడు. ఆ అమ్మాయి తనతో పరిచయం పెంచుకోవాలని చూస్తోంది.... అదో మహాభాగ్యంగా ఆమె



భావిస్తోంది అని సంబరపడిపోయాడు.

కోస్తున్న కోతల్ని ఆసక్తితో వినేవాళ్ళు వుంటే 'టంగుటూరి మిరియాలు తాటికాయలంత' అనే వాళ్ళలో సర్వప్రధముడు అయిన మన ఆనందరావు ఇంకా విజృంభించాడు. తన కీర్తిని దేశపు టిల్లలు దాటించాడు.

అమెరికాలో తనకు అభిమానులు వున్నారన్నాడు. రష్యాలో తనంటే పడి ఛస్తారన్నాడు. మలేషియాకీ, సింగపూరుకీ పక్కింటికి వెళ్ళివచ్చినంత తేలిగ్గా తన అభిమానుల పిలుపు మేరకు వెళ్ళి వస్తూ వుంటానన్నాడు.

రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భారత ప్రభుత్వం తనకు 'పద్మభూషణ' బిరుదు ఇయ్యకపోతే అది చాలా ఆశ్చర్యకరమైన విషయం అయ్యి తీరుతుందని గట్టిగా చెప్పాడు.

ఆ సుందరాంగి మళ్ళీ చూసింది. ఈసారి చిన్నగా నవ్వాడు ఆమెను చూసి. ఆమె వెంటనే తల తిప్పుకుంది.

'ఫర్వాలేదు.. పిట్ట నెమ్మది నెమ్మదిగా వలలో పడుతోంది..' అనుకున్నాడు. అతను లోలోన పొంగి పోతున్నాడు. ఆ సుందరాంగి నెమ్మది నెమ్మదిగా తన మాటల వల్ల ప్రభావితం అవుతోంది. ఇంకాస్సేపట్లో తనతో పరిచయం పెంచుకుంటుంది. తన అభిమానిగా మారిపోతుంది. తనంటే పడి ఛస్తున్నానని అంటుంది. వాళ్ళింటికి రమ్మని ఆహ్వానిస్తుంది. అదే జరిగితే తను వెంటనే అంగీకరించ కూడదు. బింకం చూపాలి. తనకు చాలా అర్జంటు పనులున్నాయని ఫోజు కొట్టాలి. ఆమె బ్రతిమాలుతుంది. అప్పుడే అంగీకరించి ఆ సుందరాంగితో కల్సి వెళ్ళాలి. ఆమెతో గడిపే ప్రతిక్షణం ఒక మరుపురాని మధురక్షణంగా మార్చుకోవాలి. ఇంకా...

అతని ఆలోచనల్ని భంగం చేస్తూ ఆ పెద్దమనిషి పలుకరించాడు.

"ఇంకా ఏమన్నా చెప్పండి.. మీ గురించి తెల్సుకోవాలని వుంది. ఈ రోజు నిజంగా సుదినం.. మీ పరిచయ భాగ్యం కల్గింది.." అన్నాడు.

సరిగ్గా అవే మాటలు తను ఆ సుందరాంగి నుంచి రావాలని తన ఆశ. సరే... నెమ్మది నెమ్మదిగా వల పన్నుతున్నాడు కదా... తొందర ఎందుకు? ఆలోచించాడు... ఇంకా ఏం చెప్పుకోగలడు తన గురించి... అన్నిరకాలుగానూ తనని తాను పొగిడేసుకున్నాడు. ఆవగింజంత కూడా నిజం లేని విషయాన్ని ఆకాశమంత పెద్దగా చేసి చెప్పడం చాలా కష్టమే అన్పించింది.

"చాలా మంది సినిమా ఏక్టర్లు, మంత్రులు నా స్నేహితులే. నేను వాళ్ళ స్నేహితుడు కావడం వాళ్ళకు గర్వకారణం అని చాలా మంది చాలా తరుచుగా అంటూ వుంటారు..." అంటూ మరో బాణం విసిరాడు.

ఆ సుందరాంగి మళ్ళీ చూసింది.

ఆలోచించసాగేడు ఆనందరావు.

'ఈ అమ్మాయి కాస్త మితభాషి లాగే వుంది. ఇంతగా తన గురించి చెప్పుకున్నాడు. ఆ చెప్పిన ప్రతిమాటా ఆమె విన్నది. అయినాకూడా ఇంత వరకూ కల్పించుకుని మాట్లాడకపోవడం వింతగానే వుంది. రచయితలు అంటే అమ్మాయిలందరూ పడి ఛస్తారని తను విన్నది నిజం కాదా?..'

ఆడపిల్లలకు పుస్తకాలుంటే చాలు.. పిచ్చిగా చదువుతారు... రాబోయే స్టేషన్లో ఒక తెలుగు వారపత్రిక కొంటే ఇమ్మని ఆమె అడుగుతుంది. ఆ రకంగా ముందు ఆమె ఒకసారి మాట్లాడితే చాలు... అభిమన్యుడిలా తను ముందుకు దూసుకుపోతాడు. మరో పది నిమిషాల్లో ఏదో స్టేషన్లో ఆగింది రైలు. ఒక వారపత్రిక కొన్నాడు అతను. ఆమెకు కన్పించేలా పట్టుకుని కూర్చున్నాడు. అయినా ఆమె అడగలేదు. నిజంగా ఇది ప్రపంచంలో ఎనిమిదో వింత.

తను ప్రయాణం చెయ్యవల్సిన దూరం తరిగిపోతున్నది. అయినా ఆమెకు దగ్గర కాలేకపోతున్నానన్న బాధ అతనిలో పెరిగిపోతున్నది. అందుకే కల్పించుకుని–

"తీసుకోండి.." అంటూ ఆ పుస్తకం ఆమె చేతిలో పెట్టాడు. ఆమె బాంబు పేల్చింది– ఇంగ్లీషులో.

"అబ్బే... నాకు అక్కర్లేదు... నాకు తెలుగురాదు.. ఏం చేసుకోను ఈ పుస్తకం?" అంది.

తడబడుతూ అడిగేడు.

"తెలుగు చదవడం రాదా... మాట్లాడటం రాదా... మీరు తెలుగమ్మాయి కాదా?"

"కాదు... నేను బెంగాలీ అమ్మాయిని. తెలుగు వారి అలంకరణ నాకు ఇష్టం కనుక నేను ఇలా వున్నాను. నన్ను చూసి తెలుగు అమ్మాయిగా మీరు భ్రమపడితే

మిహిర్ సాహసం

ఇంగ్లీష్ ఛానెల్‌ను ఈది గజఈతగాడుగా విశిష్ట స్థానం పొందినవాడు మిహిర్‌సేన్. ఆయన 1958 సెప్టెంబర్ 27వ తేదీన ఇంగ్లీష్ ఛానెల్‌ను ఈది యిటువంటి సాహసం చేసిన భారతీయులలో ప్రథమ వ్యక్తి అయ్యాడు. 1966వ సంవత్సరంలో యూరప్– ఆఫ్రికాల మధ్యవున్న జిబ్రాల్టర్ జలసంధిని, పనామా కాల్వను, భారత్– శ్రీలంకల మధ్య వున్న పాక్ జలసంధిని యీది ప్రపంచ రికార్డు సృష్టించాడు సేన్. ఇన్ని రికార్డులు నెలకొల్పిన ఈ గజఈతగాడిని మెచ్చుకోవలసిందే.

సాహితీ పజిల్

గెల్చుకోండి రు. 200

గళ్ళనుడి కట్టు-30



-కూర్పు: వంగలి వి. కృష్ణారావు

ఆధారాలు

నిలువు

1. వీడి పేరుతో రామాయణంలో అరణ్యం
3. శంతనుడి మామ
4 దరువును కొద్దిగా మార్చండి కొయ్య వస్తుంది
8. చెంచులక్ష్మి బంధువులు
9. రావణుడు చేసిన అనాథ చుప్పనాతి
0. అతిబలలో స్త్రీ
1. తిథి నియమం లేకుండా వస్తాడు
4. దనుజులకు శత్రువు విష్ణువు
5. మందర పర్వతం మోసింది
7. మేఘాలు చూస్తే చాలు నృత్యం చేస్తుంది

అడ్డం

2. దారమునకు ఒక అక్షరం ముడివేస్తే వంది
5. పాషండుడు కాదు నపుంసకుడు
6. బరువుకు దీర్ఘం ఇస్తే పుట్టి
7. మరీ అంతపరాకైతే ఎలా ఆలోచించండి
12. 9 నిలువులోనే ఉన్నది
13. భల్లూకరాజు కూతురు కృష్ణుని భార్య
16. అజానుబాహువులవాడు రాముడు
18. కర్మము కాదు కవచము
19. సుమతికి వ్యతిరేక పార్టీ
20. సముద్రం వారిది, పొరపాటుదిద్దండి

ఆధారాలున్నాయి. నుడి కట్టు గళ్లు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి. ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు. **200/-**లు బహుమతి లభిస్తుంది-ఒకరి కన్నా ఎక్కువ మంది కరెక్టు ఆన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే.

-ఎడిటర్

ఆంధ్రప్రచిత్రవారపత్రిక

పంపినవారి పేరు...

పూర్తి చిరునామా...

....పిన్ కోడ్.................

ముగింపు తేది: 15-10-'90

అందులో నా తప్పు లేదు. నాకు తెలుగు మాట్లాడటం కానీ, ఎవరైనా మాట్లాడుతుంటే అర్థం చేసుకోవడం కానీ రాదు. ఇక తెలుగు చదవటం అన్నది మరింత అసాధ్యమైన విషయం కదా... అయినా ఇంత వివరంగా ఎందుకు అడుగుతున్నారో తెలుసుకోవచ్చా?'' అంది ఆమె.

వెలక్కాయ గొంతులో అడ్డుపడిన వాడిలా కాస్సేపు తబ్బిబ్బైపోయాడు.

''నేను మాట్లాడుతుంటే మధ్య మధ్యలో నా వైపు ఎందుకు చూశారు?... నా మాటలు మీకు అర్థం అవుతున్నాయనీ అందుకే ప్రశంసాపూర్వకంగా మీరు నా వైపు చూస్తున్నారనీ అనుకున్నాను..'' అన్నాడు.

వ్యవహారం ఈ రకంగా అడ్డం

టపాకాయ తుస్సుమంది

తిరిగిపోయాక ఇక విషయం పూర్తిగా తెలుసుకోవడం మంచిదన్న అభిప్రాయంతో ఆ రకంగా అడిగేడు. ఆమె కూడా సంకోచం లేకుండా వెంటనే అంది

''ఆ విషయం వదిలేస్తే మంచిది. ఎందుకంటే నేను నిజం చెప్తే మీరు బాధపడవల్సి వస్తుంది మరి...''

ఆనందరావులో పట్టుదల ఎక్కువైంది

''ఫర్వాలేదు... చెప్పండి...'' అన్నాడు.

''అతిగా వాగే వాళ్ళంటే నాకు పరమ అసహ్యం. పైగా నాకు అర్థం కాని భాషలో మీరు వాగుతుంటే నాకు చిరాకు కల్గింది.. దయచేసి నోరు మూసుకుంటారా... అని చెప్పేందుకు మి వైపు చాలా సార్లు చూశాను. మీ ముఖం చూసి మళ్ళీ ఎందుకో జాలి కలిగి ఊరుకున్నాను. మీ అర్థంకాని వాగుడు భరించాను...'' అంది ఆ సుందరాంగి.

నీరసించి పోయాడు ఆనందరావు. ఎవరి కోసం ఆ వాగుడు ఉద్దేశింపబడిందో అది వారిని చేరలేదు. తన పరపతిని పెంచకపోగా 'వాగుడు కాయ' అన్న బిరుదు దక్కించుకున్నాడు ఆ సుత్తి ద్వారా.

ఘోరంగా దెబ్బతిన్నాడు. బ్రహ్మాండంగా పేలుతుందని పదిమందినీ పిలిచి వెలిగించిన టపాకాయ... తుస్సుమంది.

చేతుల్లో ముఖం దాచుకుని వుండిపోయాడు. రైలు గమ్యం చేరి దిగే వరకూ ఒక్కమాట కూడా మాట్లాడలేదు అతను.

ం

Editorial Adviser: *S. RADHAKRISHNA*, Editor: *VEERAJI*.
Printed and Published by *S. NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003.
Phones: Editorial: 75667, Business: 61247, 61248.

Nilayam Acc. No.